నవభూమి
హైదరాబాద్
04 అక్టోబర్,2024 శుక్రవారం | పేజీలు:7
www.epaper.navabhoomi.in



# తెలంగాణ శాసమండలి చీఫ్ విప్‌గా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 3: (నవభూమి ప్రతినిధి)** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తెలంగాణ శాసమండలి చీఫ్ విపు గా నియమితులైన సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి ని కలసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి,, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం సుధీర్ రెడ్డి , మేడ్చల్ ఇంచార్జ్ వజ్రాష్ యాదవ్ , ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి , అంబర్ పేట్ నియోజకవర్గ ఇంచార్జ్ రోహిన్ రెడ్డి, గడ్డం రాజేందర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# బాలుడిపై లైంగికదాడికి పాల్పడిన యువకుడికి పదేళ్ల జైలు

**రంగారెడ్డి జిల్లా-నవభూమిబ్యూరో:** ఉచిత వసతి గృహంలో ఉంటూ ఏడో తరగతి చదువుతున్న బాలుడిపై లైంగికదాడికి పాల్పడ్డ యువకుడికి న్యాయస్థానం పదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.16,000 జరిమానా విధించింది.ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీత బర్ల కథనం ప్రకారం.. ఫలక్‌నుమాకు చెందిన మహ్మద్ అబ్దుల్ మజీద్ (23) సరూర్‌నగర్ పరిధిలోని ఓ వసతిగృహంలో పనిచేసేవాడు. 2018 ఏప్రిల్ 22 రాత్రి వసతి గృహంలో నిద్రిస్తున్న బాలుడి(13)ని బలవం తంగా మరో గదిలోనికి తీసుకెళ్లి భయభ్రాంతులకు గురిచేసి లైంగికదాడికి పాల్పడ్డాడు. సరూర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. కేసు విచారించిన రంగారెడ్డి జిల్లా ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి గురువారం తుదితీర్పు వెల్లడించారు.


నిందితుడు అబ్దుల్ మజీద్

బాధిత బాలుడికి రూ.5 లక్షల పరిహారం ప్రకటించారు. నిందితుడు చెల్లించే జరిమానాను బాలుడి వైద్య ఖర్చులు, పునరావాసానికి కేటాయించాలని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.

**ప్రైవేటు ఉపాధ్యాయుడికి ఐదేళ్ల జైలు**

విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుడికి గురువారం పోక్సో కోర్టు అయిదేళ్ల జైలు, రూ.5 వేల జరిమానా విధించి బాలికకు రూ.25 వేలు చెల్లించాల్సిందిగా తీర్పునిచ్చినట్లు మల్కాజిగిరి ఠాణా సీఐ సత్యనారాయణ తెలిపారు. విజయనగరం జిల్లా కొమరాడ మండలం రావికారవలస గ్రామానికి చెందిన వెంకటరమణ(40) మౌలాలి గౌతమ్ కాన్సెప్ట్ పాఠశాలలో 2016లో ఉపాధ్యాయుడిగా పనిచేసినప్పుడు పదోతరగతి విద్యార్థినిపట్ల అసభ్యంగా ప్రవర్తించాడు.

## డిజిటల్ కార్డులో 30శాఖల సమాచారం

2

# ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక ఫోకస్

- 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ
- రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు
- సన్నాల పేరిట జరిగే గోల్‌మాల్‌కు కట్టడి
- జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం వీడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్, అక్టోబర్ 3, నవభూమి ప్రతినిధి:**సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్‌రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఈ సీజన్ నుంచే సన్నాలకు ఎమ్మెస్పీకి అదనంగా ఒక్కో క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గత సీజన్ లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మిన రైతులకు మూడు రోజుల్లో డబ్బులు ఇచ్చామని, ఈసారి 48 గంటల్లోపే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు జిల్లాల నుంచి ఈ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సివిల్ సప్లయిస్ ఎండీ డీఎస్? చౌహన్, వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు ఈసారి రాష్ట్రవ్యాప్తంగా 7 వేలకుపైగా కొనుగోలు కేంద్రాలు నెలకొల్పినట్లు సీఎం ప్రకటించారు. ఇప్పటికే గుర్తించిన కేంద్రాలు కాకుండా.. ఎక్కడైనా కొనుగోలు కేంద్రం అవసరమని కలెక్టర్లు భావిస్తే అక్కడ కొత్త కేంద్రం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో ఈ వానాకాలంలో 66.73 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో 140 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసిందని సీఎం చెప్పారు. సన్న వడ్లకు బోనస్ ఇవ్వటం ఇదే మొదటిసారి కావటంతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడా ఎలాంటి తప్పుడు జరగకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందని అన్నారు. సన్నవడ్ల సేకరణకు వీలుగా వేర్వేరు కొనుగోలు కేంద్రాలు, లేదా కొనుగోలు కేంద్రాల్లో వేర్వేరు కాంటాలు ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. సన్న వడ్లు కొనేటప్పుడు నిర్దేశించిన ప్రమాణాలు తప్పకుండా పాటించాలని అధికారులను అప్రమత్తం చేశారు. సన్న రకాలను ధ్రువీకరించే యంత్రాలు, సిబ్బందిని అన్ని కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని చెప్పారు. సన్న వడ్ల సేకరణలో అప్రమత్తంగా లేకపోతే గోల్?మాల్? జరిగే ప్రమాదముందని ముఖ్యమంత్రి హెచ్చరించారు. అటువంటి తప్పులు, అవకతవకలు జరగకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని చెప్పారు. ప్రతి కేంద్రానికి ఒక నెంబర్ కేటాయించాలని, ఆ కేంద్రంలో కొనుగోలు చేసిన వడ్ల సంచులపైన ఆ నెంబర్ తప్పకుండా వేయాలని సూచించారు. దీంతో ఏ తప్పు జరిగినా, ఏ దశలో గోల్? మాల్? జరిగినా ఎక్కడ జరిగిందో సులభంగా తెలుసుకునే వీలుంటుందని చెప్పారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి ధాన్యం రాష్ట్రంలోకి రాకుండా కట్టడి చేయాలని ముఖ్యమంత్రి పోలీస్ అధికారులను అప్రమత్తం చేశారు. అన్ని మార్గాల్లోనూ పకడ్బందీగా నిఘా ఉంచాలని, చెక్ పోస్టుల వద్ద నిరంతర పర్యవేక్షణ ఉండాలని చెప్పారు తాలు ,తరుగు, తేమ పేరు తో రైతులను మోసం చేసే వారిని సహించవద్దని, అవసరమైతే క్రిమినల్ కేసులు పెట్టాలని సీఎం చెప్పారు. రైతులు ఎక్కడ కూడా దోపిడీకి గురి కాకూడదని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును కలెక్టర్లు బాధ్యతగా స్వీకరించాలని కోరారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో సరిపడే సంఖ్యలో గోనె సంచులు, టార్పాలిన్లు, మాయిశ్చర్ మిషన్లు, డ్రైయర్లు, ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు.

## తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి ఎస్సీ వర్గీకరణ చేపట్టవద్దని వినతి పత్రం



**హైదరాబాద్, అక్టోబర్ 3, నవభూమి ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి ఎస్సీ వర్గీకరణ చేపట్టవద్దని వినతి పత్రం సమర్పించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి చెన్నయ్య సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం మొట్టమొదట జనాభా లెక్కలు తీయాలని ఏ కులాలు రిజర్వేషన్లు అనుభవించాయో ఎవరికీ అన్యాయం జరిగిందో నిరూపన జరిగిన తర్వాతనే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని కోర్టు తన తీర్పులో స్పష్టంగా వెల్లడించిందని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ స్ధాయిలో ఎస్సీ వర్గీకరణ పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఏఐసీసీ ఎలాంటి విధానపరమైన నిర్ణయం తీసుకోక ముందే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తొందర పాటు చర్యలకు పాల్పడవద్దని కోరారు కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాల్లో వర్గీకరణ పై ఎలాంటి కదలిక లేదని తెలంగాణలో క్యాబినెట్ సబ్ కమిటీలు వేయటం సరికాదని కాంగ్రెస్ అధ్యక్షుని చెన్నయ్య కోరారు ఈ కార్యక్రమంలో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు గోపోజి రమేష్ బాబు బేరా బాలకృష్ణ తాళ్లపల్లి రవి మేక వెంకన్న పుణ్య భాను ప్రకాష్ కే వినయ్ కుమార్ఎస్ నాను తాలూకా అనిల్ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య తెలంగాణ కోసం కలిసి పని చేద్దాం

### గాంధీ జయంతి సందర్భంగా ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



**ఖైరతాబాద్ అక్టోబర్ 3 (నవభూమి ప్రతినిధి):** గాంధీ జయంతి సందర్భంగా ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ఆరోగ్య తెలంగాణ రాష్ట్రంలో కలిసి పనిచేద్దాం, మరిన్ని వైద్య పరీక్షలు చేయండి.. మా సహకారం ఉంటుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. హైదరాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం గాంధీ భవన్ లో బుధవారం (అక్టోబర్2)మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా రెనోవా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ భవన్ కు వచ్చిన కార్యకర్తలు నాయకులు హెల్త్ చెకప్ చేసుకున్నారు.

## మత్స్య కారుల కుటుంబాలను ఆదుకుంటాం



**ఖైరతాబాద్ అక్టోబరు 3 (నవభూమి ప్రతినిధి):**ఎన్ని ఒడుదుగులు ,ఎన్ని కష్టాలు ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ అకుంఠిత దీక్షతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారుగత ప్రభుత్వం చేప పిల్లలతో పేరుతో దొంగ బిల్లులు పెట్టింది.మత్స్యకారుల కుటుంబాల జీవన విధానం మెరుగుపడలని ఈ కార్యక్రమం పై చొరవ తీసుకున్నారు.9 సంవత్సరాలుగా మత్స్యశాఖలో మీరు చేసిన పాపాలు గుట్టలుగా పేరుకుపోయింది..అన్నని మీరు గెలిపించి హైదరాబాద్ ఇన్చార్జిచేశారు..కరీంనగర్ హుస్నాబాద్ ప్రజలను మర్చిపోనునవరాత్రి ఉత్సవాల్లో మత్యకారుల ఇంట్లో వెలుగులు నింపాలి..ఈ యజ్ఞం ఆపకూడదు..మత్యకారులు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అధికారులు చూసుకోవాలి.. ఏ అవసరం వచ్చినా మంత్రి పొన్నం ప్రభాకర్ మీ తమ్ముడు మెట్టు సాయి కుమార్ ఉంటారు..ప్రతి మత్స్యకారుల కుటుంబాల ప్రతి ఇంట్లో రేవంత్ రెడ్డి ఫోటో ఉంటుంది..

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ కు వరద బాధితుల పిల్లల కోసం పాఠశాలల,కళాశాలల యాజమాన్యం పుస్తకాలు, స్టేషనరీ జిల్లా కార్యాలయానికి అందజేత







**ఖైరతాబాద్, అక్టోబరు 3 (నవభూమి ప్రతినిధి):**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ కు వరద బాధితుల పిల్లల కోసం పాఠశాలల మరియు కళాశాలల యాజమాన్యం పుస్తకాలు మరియు స్టేషనరీ జిల్లా కార్యాలయానికి అందజేత:ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హైదరాబాద్ జిల్లా శాఖా చైర్మన్ మామిడి భీమ్ రెడ్డీ ఆదేశాల మేరకు హైదరాబాద్ జిల్లా యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ మణిదీప్ ఆధ్వర్యంలో జిల్లా సైన్స్ అధికారి, రెడ్ క్రాస్ లైఫ్ మెంబెర్ సి ధర్మేందర్ రావ్ జిల్లా లోని వివిధ స్కూల్స్ నుండి దాదాపు 4526 పుస్తకాలు జిల్లా కార్యాలయానికి అందజేశారు.ఇందులోఅల్ సెయింట్ హై స్కూల్స్ నుండి 3164 పుస్తకాలు, 3626 పెన్సిల్స్ , 1214 ఏరాజర్, , 752 షార్ప్ నర్స్, 153 పౌచెస్ , 81 ఎక్సమ్ పాడ్స్, 44 కలర్ పెన్సిల్ , 251 జియోమెట్రి బాక్స్ , 44 స్కేల్స్ అందజేశారు. ఓల్డ్ సిటీ లోని శారదా విద్యాలయ పాఠశాల 300 పుస్తకాలు ను పంపిణీ చేసింది. శారద విద్యాలయ కళాశాల నుండి 320 పుస్తకాలు అలాగే . ప్రభుత్వ ఉన్నత పాఠశాల సుల్తాన్ శాహి నుండి 130 పుస్తకాలు సేకరించి ఈ రోజు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ , మసాబ్ ట్యాంక్ హైదరాబాద్ జిల్లా శాఖా లో ఇవ్వడం జరిగింది. బేగంపేట్ లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నోట్ బుక్స్ టెక్స్ట్ బుక్స్ మరియు స్టేషనరీ ని రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా కార్యాలయానికి అందజేశారు.

# డిజిటల్ కార్డులో 30శాఖల సమాచారం

### కుటుంబ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**హైదరాబాద్, అక్టోబర్ 3 నవభూమి ప్రతినిధి:** ప్రజలకు సంక్షేమ పథకాలు అందు బాటు లోకి తీసు కొచ్చేం దుకే ఫ్యామిలీ డిజిటల్ కార్డు లు.ఇవాల్టి నుంచి 119 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ చేపడుతున్నాం. రేషన్ కార్డు కావాలని ప్రజలు పదేళ్లు చెప్పులరిగేలా తిరిగినా ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం స్పందించలేదు.ప్రతీ పేద వాడికి రేషన్ కార్డు అందించాలని మా ప్రభుత్వం సంకల్పించింది. అందుకే ఇతర రాష్ట్రాల్లోని విధానాలను అధ్యయనం చేసి ఒక కొత్త విధానాన్ని తీసుకొస్తున్నాం.కొంతమందికి రేషన్ కార్డుకి, ఫ్యామిలీ డిజిటల్ కార్డుకు తేడా తెలియకపోవడం దురదృష్టకరం.సంక్షేమ పథకాల అమలు విషయంలో వివిధ శాఖల సమాచారమంతా ఒకే కార్డులో పొందుపరుస్తాం..30శాఖల సమాచారం ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ఒక్క క్లిక్ తో అందుబాటులోకి వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.వన్ స్టేట్ వన్ కార్డు విధానంతో ప్రభుత్వం ముందుకెళుతోంది.అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించేందకే ఈ విధానం..మీ కుటుంబాలకు ఒక రక్షణ కవచంలా ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఉంటుంది.అన్ని సంక్షేమ పథకాలు ఒకే కార్డు ద్వారా అందించనున్నాంరేషన్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, ఇతర సంక్షేమ పథకాలన్నింటికీ ఈ కార్డు ఉపయోగప డుతుంది.ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ప్రతీ ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ కూడా పొందుపరుస్తాం.పేదలను ఆదుకునేందుకే ఫ్యామిలీ డిజిటల్ కార్డుఅమలులో సమస్యలు గుర్తించేందుకు ఇవాళ పైలట్ ప్రాజెక్టును చేపడుతున్నాం..పైలట్ ప్రాజెక్ట్ లో వచ్చే సమస్యల ఆధారంగా పరిష్కారాలతో ముందుకెళతాం.ప్రతీ నియోజకవర్గానికి ఒక ఆర్డీవో స్థాయి అధికారిని పర్యవేక్షణ అధికారిగా నియమిస్తున్నాం.ఫ్యామిలీ డిజిటల్ కార్డులో మహిళనే కుటుంబ పెద్దగా పొందుపరుస్తు న్నాం.గత ప్రభుత్వం పదేళ్లలో చేసింది తప్పులు.. అప్పులే.వీటితో రాష్ట్రం నిండా మునిగింది.ఆ తప్పులు. అప్పులను సరిదిద్దుతూ ముందుకు వెళు తున్నాం.పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు కనోన్మెంట్ సమస్యలను పరిష్కరించలేదు.మేం అధికారంలోకి వచ్చాక కేంద్రానికి భూ బదలాయింపు ద్వారా కంటోన్మెంట్ ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాంకల్వకుంట్ల కుటుంబం అధికారంతో పాటు విచక్షణ కొల్పోయింది.పదేళ్లు నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారు.. అందుకే ప్రజలు మీ ఉద్యోగం ఊడగొట్టారు.మేం అధికారం లోకి వచ్చాక ఉద్యోగ నియామకాలు చేప ట్టాం.హైదరాబాద్ నగరాన్ని కాపాడాలన్న ఉద్దేశం తోనే హైడ్రా, మూసీ ప్రాజెక్టును తీసుకొస్తున్నాం. కిరాయి మనుషులతో మీరు చేసే హడావుడి తెలంగాణ సమాజం గమనిస్తోంది.పదేళ్లు మీరు దోచుకున్న సొమ్ముమీ పార్టీ ఖాతాలో రూ.1500 కోట్లు మూలుగుతున్నాయి.అందులోంచి రూ.500 కోట్లు మూసీ ప్రాంత పేదలకు పంచి పెట్టండి.ప్రత్యామ్నాయం ఏం చేయాలో చెప్పండి… ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉంది.హైడ్రాపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదు.మూసీ మురికిలో బ్రతుకుతున్న పేదలకు ఇళ్లు ఇచ్చి, రూ.25వేలు ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని పెంచుతున్నాం.మీ ఫామ్ హౌస్ లను కాపాడుకోవడానికే పేదల ముసుగు అడ్డం పెట్టుకుంటున్నారు.కేటీఆర్ అక్రమంగా నిర్మించిన మీ ఫామ్ హౌజులు కూల్చాలా వద్దా?సబితమ్మ ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్ లు ఉన్నాయి.. వాటిని కూలగొట్టాలా వద్దా..?ఫామ్ హౌసులు కూలుతాయనే పేదలను అడ్డు పెట్టుకుంటున్నారు. నల్లచెరువులో, మూసీ నది ఒడ్డున ప్లాట్లు చేసి అమ్మింది మీ పార్టీ నాయకులు కాదా..?20ఏళ్లు ప్రజల్లో తిరిగినవాన్ని నాకు పేద ప్రజల కష్టాలు తెలియదా?మూసీని అడ్డు పెట్టుకుని ఎంతకాలం తప్పించుకుంటారు..?జవహర్ నగర్ లో 1000 ఎకరాలు ఉంది… రండి పేదలకు పంచి ఇందిరమ్మ ఇండ్లు కట్టిద్దాం..ఇక్కడి ఎంపీ మోదీ దగ్గర నుంచి ఏం తీసుకొస్తారో చెప్పాలి.సబర్మతి రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేయొచ్చు కానీ.. మూసీని అభివృద్ధి చెయ్యొద్దా ఈటెలా?కేటీఆర్, హరీష్ లు మాట్లాడిన జిరాక్స్ కాపీ తీసుకుని ఈటెల మాట్లాడుతున్నారు.పార్టీ మారినా ఈటెలకు పాత వాసనలు పోలేదు.మూసీ పరివాహక ప్రాంతాల పేదలకు ఇండ్లు తీసుకురావడానికి మోదీ దగ్గరకు వెళదాం రండి… నాకు రావడానికి ఎలాంటి భేషజాలు లేవు.బీఆరెస్, బీజేపీ నాయకులకు సూచన చేస్తున్నా… నగరంలో చెరువుల లెక్క, ఆక్రమణల లెక్క తీద్దాం రండి.వందలాది గొలుసుకట్టు చెరువులు ఆక్రమణకు గురయ్యాయి. దీంతో వరదలు వచ్చి లక్షలాది కుటుంబాలు ఆగమవుతున్నాయి.ఇప్పటికే చెరువులు, నాళాలు మూసుకుపోయాయి.. ఇలాగే చూస్తే.. ఇంకొన్నాళ్లకు మూసీ కూడా మూసుకుపో తుంది.రాజకీయాల్లో నాకు లోతు తెలియక కాదు. నగరానికి మంచిభవిష్యత్ ను అందించేందుకే మా చర్యలు.పేదల దుఃఖం నాకు తెలుసు.. పేదవాడి కన్నీళ్లు చూడలని మేం కోరుకోవడంలేదు.ప్రతీ పేదవాడికి ప్రత్యామ్నాయం చూపించడమే మా ప్రభుత్వ ఉద్దేశం.చెరువులు, నాళాలు, మూసీ ఆక్రమణలు తొలగించాల్సిందే… పేదలకు ఎలా న్యాయం చేద్దామో మీరు అది చెప్పండి.మీ పదేళ్ల పాలన దోపిడీకే పనికి వస్తుందా…?పదేళ్లు పాలించామని, అనుభవం ఉందని చెబుతున్న వాళ్ళు పేదలకు ఏం చేద్దామో చెప్పండి..మొత్తం మంత్రివర్గాన్ని తీసుకువస్తా.. మోదీ వద్దకు తీసుకెళ్లి ఈటెల రూ.25వేల కోట్లు నిధులు ఇప్పించగలరా.ఇళ్లు లేని పేదలకు ఇండ్లు ఇవ్వడం నేరమా?విషాన్ని దిగమింగుతున్న నల్లగొండ ప్రజలను కాపడలనుకోవడం తప్పామీకు ఓటు వేయనందుకు నల్లగొండ ప్రజలను చంపేయాలని చూస్తారా?మీలాంటి సన్నాసుల కోసం బుల్డోజర్లు అవసరం లేదు…రాజకీయాల కోసం మూసీ ప్రాజెక్టు చేపట్టలేదు.. హైదరాబాద్ భవిష్యత్ కోసమే మేం ఈ ప్రాజెక్టు చేపడుతున్నాం.సంచులు తీసుకున్నవాళ్ళకే సంచుల గురించి తెలుస్తది.ఇండ్లు తొలగిస్తే ఎవరైనా సంచులు ఇస్తారా? తిట్లు తప్ప.దోపిడీ సొమ్ముతో కేటీఆర్ అడ్డగోలు పనులు చేస్తే ప్రజలు క్షమించరు..

# నార్త్ సిటీ మెట్రో సాధనకై ప్రజల పక్షాన పోరాడుతాం

- ప్రజల డిమాండ్ మెరకు మెట్రో రైలును నడిపించాలి:ఎమ్మెల్యే కెపి.వివేకానంద్
- మెట్రో రైలును విస్తరించడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపాదనలు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది

**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 3:( నవభూమి ప్రతినిధి)**నగరంలోని బిఆర్ఎస్ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.69 కిలోమీటర్ల మేర మెట్రోను పూర్తి చేసి ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మెట్రో రైలును నగరంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించాలని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎంతో ముందు చూపుతో రాయదుర్గం నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు తీసుకువెళ్లాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. మెట్రో రెండవ దశ మెట్రో పనులకు 24 వేల కోట్ల బడ్జెట్ ను బిఆర్ఎస్ ప్రభుత్వం కేటాయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో కేవలం 11 వందల కోట్లు బడ్జెట్ లో పెట్టింది. మహానగరాన్ని అన్ని వైపులా అభివృద్ధి చేసే దిశగా నాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో సికింద్రాబాద్ నుంచి శామీర్ పేట్, ప్యారడైజ్ నుంచి బోయిన్ పల్లి, సుచిత్ర, కొంపల్లి మీదుగా మేడ్చల్ వరకు మెట్రో రైల్ ను విస్తరించేందుకు పెట్టిన ప్రతిపాదనలను కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రద్దు చేశారు. హైదరాబాద్ ఉత్తర ప్రాంతంలో ప్రజల డిమాండ్ మేరకు మెట్రో రైలు తీసుకురావాలని బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. రేవంత్ రెడ్డి గతంలో ఎంపీగా పని చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి మెట్రో అవసరం ఉందని ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి చెప్పారు. రైతు రుణమాఫీ,రైతు భరోసా,ఆరు గ్యారెంటీలు ఇవ్వకుండా మోసం చేసినట్లుగానే మెట్రో రద్దుతో కుత్బుల్లాపూర్, మేడ్చల్, అల్వాల్, కుత్బుల్లాపూర్ ప్రజలను మోసం చేశారు. మేడ్చల్ మెట్రో సాధసమితి పేరుతో మెట్రో రైలు కావాలని ప్రజలు నిరసనలతో డిమాండ్ తెలియజేస్తున్నారు. రేవంత్ రెడ్డి విధ్వంసకర నిర్ణయాలతో హైదరాబాద్ ప్రతిష్ట మసక బారుతోంది. నార్త్ సిటీకి మెట్రోను ఏ విధంగా ఎలా రద్దు చేశారో. ఎందుకు రద్దు చేశారో. ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి, నార్త్ సిటి మెట్రో రద్దును బిఆర్ఎస్ పార్టీ తరపున మేము ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

ప్రభుత్వం ఇప్పటికైనా నార్త్ సిటీ మెట్రో రైల్ ఆవశ్యకతను గుర్తించి మెట్రో రైలు రద్దును ఉపసంహరించుకోకుంటే ప్రజలతో కలిసి బిఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమం నిర్వహిస్తుంది.

# ఆర్టీసీ డిపోను హెచ్ఎంటి ఖాళీ స్థలంలో ఏర్పాటుకు సహకరించండి

## సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 3:** తెలంగాణ లోని ఇతర జిల్లాలకు చెందిన సూమరు 50 బస్సులు ప్రతి రోజు రాత్రినిలిపిఉంటాయని, అలాగేనిత్యంవందలాదిమందిప్రయాణికులు ప్రయాణం కొనసాగిస్తుంటారని కావున ప్రయాణికుల సౌకర్యార్థం జగద్గిరిగుట్ట లో బస్ డిపోను ఏర్పాటు చెయ్యాలని నేడు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి ద్వారా రాష్ట్ర రోడ్డు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ ని రాష్ట్ర సచివాలయంలో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హైదరాబాద్ లో నూతన బస్ డిపోలను ఏర్పాటు చేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందని అందులో జగత్గిరిగుట్ట కూడా ఉండేలా చూస్తామని సిపిఐ నాయకత్వానికి తెలిపారు.

సిపిఐ ఆధ్వర్యంలో గత కొద్ది సంవత్సరాలుగా అనేక సార్లు బస్ డిపో కోసం పోరాటం చేశామని,అనేక సార్లు వినతిపత్రాలు కూడా ఇచ్చామని,కలెక్టర్‌కి కూడా సర్వే చెయ్యమని చెప్పామని, జగద్గిరిగుట్ట లో బస్ డిపో ఏర్పడటం వల్ల ట్రాఫిక్ రద్దీ తీరుతుందని, ఇతర జిల్లాల నుండి వచి ఆగే బస్ డిపో లకు చెందిన సిబ్బంది విశ్రాంతి తీసుకోవచ్చని,ప్రజలకు ఉపాధి లభిస్తుందని కావున కచ్చితంగా బస్ డిపో ఏర్పాటు కొరకు సహకరించాలని కోరారు.మంత్రి ని కలవడానికి చోరువ చూపి దగ్గరుండి మంత్రిని కల్పించడానికి పూర్తి సహకారం సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్ రెడ్డి అందించారని వారికి సిపిఐ కుత్బుల్లాపూర్ సమితి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ టీ నర్సింహ, సమితి సభ్యులు ఏసురత్నం, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావ్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి ప్రజా సమస్యలను పరిష్కరించాలి : సిపిఎం



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 3: (నవభూమి ప్రతినిధి)** సి,పిఎం సూరారం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గాజులరామారం సర్కిల్ డీఈ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్, శాఖ కార్యదర్శులు, పసుల అంజయ్య, రావుల స్వాతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలని ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలను పరిష్కారం చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి వృద్ధాప్య వితంతు, వికలాంగుల పెన్షన్లను కూడా ఎంతో ఇందిరమ్మ ఇళ్ళను అర్హులకు కేటాయించాలని అన్నారు డివిజన్ పరిధిలో వర్షాల వలన చాలామంది ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్నారని మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ ప్రబలుతున్నాయని వెంటనే ప్రభుత్వం పేదలకు ఉచిత మొబైల్ వైద్యం అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సంజీవరాజు అంబయ్య, కృష్ణ, లక్ష్మి, దుర్గానాయక్ యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పెద్ద అంబర్పేట్ మున్సిపల్ చైర్ పర్సన్‌గా పండుగల జయ శ్రీ రాజ్



**ఎల్బీనగర్– నవ భూమి ప్రతినిధి:** గురువారం ఉదయం 11 గంటలకు తట్టి అన్నారంలో పెద్ద అంబర్ పేట మున్సిపల్ చైర్ పర్సన్ గా పండుగల జయశ్రీ రాజ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఎన్నికకు ముఖ్యఅతిథిగా స్పెషల్ ఆఫీసర్ నియామకం అతనిఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహణ కలెక్టర్ ఆదేశానుసారం ఎన్నిక ఈ ఎన్నికకు 24 మంది కౌన్సిల్ సభ్యులు ఒక ఎమ్మెల్సీ కో ఆప్షన్ మెంబర్గా హాజరు అయినారు 13 మంది రౌండ్స్ తో 21 మంది సభ్యులతో ఇందులో ఒకరిని ఛైర్మెన్ గా చూపించమని కోరగా 8వ వార్డ్ సభ్యురాలిని చూపించారు కొంత సమయము ఇచ్చి ఇంకా ఎవరైనా హాజరు పరచవచ్చు అని కోరగా ఎవరు నామినేట్ చేయలేదు అందుల కు ఎన్నిక నిర్వహణ పూర్తి చేశాము సభ్యులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు జయశ్రీ మాట్లాడుతూ చైర్ పర్సన్ గా ఎన్నుకున్నందుకు నాకు ఎంతో సంతోషంగా ఉంది అభివృద్ధి కోసం కృషి చేస్తాను అందుబాటులో ఉండి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో 21 మంది సభ్యులు పోలీస్ శాఖ వారు తదితరులు పాల్గొన్నారు.

# భౌరంపేట్‌లోని రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన కమిషనర్, ప్రజా ప్రతినిధులు







**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 3:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోనీ భౌరంపేట్ లో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ పనులను కమిషనర్, ప్రజా ప్రతినిధులుతో కలిసి పరిశీలించిన దుండిగల్ మున్సిపల్ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంత కాలంగా మిషన్ భగీరథ పనుల కారణంగా రోడ్డు పూర్తిగా పాడవ్వడం వలన నూతన రోడ్డును వేస్తున్నామని అన్నారు. ఈ రోడ్డు విస్తరణ వల్ల భవిష్యత్‌లో గ్రామ అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. మగ్రామస్తులు, నాయకులు, ప్రజలు ప్రతీ ఒక్కరు కూడా రోడ్డు విస్తరణ పనులకు వారి యొక్క సహకారం అందించాలని కోరారు.

నాణ్యత పాటించాల నీకాంట్రాక్టర్ కు సూచించారు. అనంతరం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆలయంను సందర్శించి ఏర్పాటు చేసిన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెంబడి బుచ్చిరెడ్డి, మురళీ యాదవ్, ధర్మారెడ్డి, సురేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కృష్ణా రెడ్డి, ఆకుల యాదయ్య, డైరెక్టర్లు సత్తిరెడ్డి, మహిపాల్ రెడ్డి, మరియు గ్రామ నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దసరా పండగకి ఊరెళ్తున్నారా..!

## శామీర్‌పేట పోలీసుల సూచనలు, జాగ్రత్తలు, హెచ్చరికలు




**శామీర్‌పేట, అక్టోబర్ 03 (నవభూమి ప్రతినిధి) :** దసరా పండగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే వారికి శామీర్‌పేట పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. పండగ వేళ ఊరెళ్తే తప్పకుండా పోలీసుల సూచనలు, జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇంట్లో ఎవరూ లేకుండా వెళ్లిపోతే సొమ్మును జాగ్రత్త చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సాధారణ రోజుల కంటే ఇలాంటి సందర్భాల్లో అధికంగా దొంగతనాలు జరుగుతాయని తెలిపారు. దొంగలు నిఘా పెట్టి నగదు, బంగారు నగలు ఎత్తుకెళ్తారని హెచ్చరించారు. ఇంటికి తాళాలు వేసి ఊరు వెళ్లాల్సి వస్తే తగిన ఏర్పాట్లు చేసుకున్న తర్వాతే వెళ్లాలని చెప్పారు. లేదంటే తిరిగి వచ్చే లోపు దోపిడీకి గురయ్యే అవకాశం ఉందని, విలువైన వస్తువులు ఉంటాయో లేదో గ్యారెంటీ ఉండదని చెప్పారు. ఈ సందర్భంగా శామీర్‌పేట పోలీసులు పలు కీలక సూచనలు చేశారు.

ముఖ్య సూచనలు

1. దసరా పండగ సెలవులకు ఊరు వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలి. లేదంటే ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలి.

2. సెలవుల్లో బయటకు వెళ్తున్నప్పుడు సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సార్ ఏర్పాటు చేసుకోవడం మంచిది. మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉన్న తాళాలు అమర్చుకోవడం ఉత్తమం. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలి.

3. కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. లేకుంటే డయల్ 100కు ఫోన్ చేయాలి.

4. వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోవాలి. ద్విచక్రవాహనాలకు తాళాలు వేయడం మర్చిపోవద్దు. వీలైతే చక్రాలను ఇనుప గొలుసుతో లాక్ వేయడం మంచిది.

5. నమ్మకమైన వాచ్‌మెన్లను మాత్రమే సెక్యూరిటీ గార్డులుగా నియమించుకోవాలి.

6. ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో చూసుకుంటూ ఉండాలి.

7. మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్తా చెదారం, వార్తా పత్రికలు, పాల ప్యాకెట్లు లేకుండా చూసుకోవాలి. ఎందుకంటే అవి ఉంటే మీరు ఇంట్లో లేరనే సమాచారం దొంగలకు తెలిసిపోతుంది. వాటిని గమనించి దుండగులు దోపిడీకి పాల్పడుతుంటారు.

8. మెయిన్ డోర్‌కి తాళం కప్ప వేసినప్పటికీ అది కనిపించకుండా కర్టెన్స్‌తో కవర్ చేయాలి.

9. బయటకు వెళ్లేటప్పుడు ఇంటి లోపల, బయట కొన్ని లైట్లు వేసి ఉంటే మంచిది. అలా చేస్తే ఇంట్లో మనుషులు ఉన్నారనుకుని దొంగలు రాకుండా ఉంటారు.

10. ఇంటి చుట్టుపక్కల నమ్మకమైన ఇరుగు పొరుగు వారిని మీ ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పడం మంచిది.

11. మీ ఇంటికి వచ్చే, వెళ్లేదారులు, ఇంటి లోపల సీసీ కెమెరాలు అమర్చుకుని డీవీఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశంలో పెట్టుకోవాలి. అల్మరా, కబోర్డ్స్‌కు సంబంధించిన తాళాలు కామన్ ఏరియాలైన చెప్పుల స్టాండ్, పరుపులు, దిండ్ల కింద, అల్మరాపైన, డ్రెస్సింగ్ టేబుల్‌లో ఉంచకుండా సీక్రెట్ ఏరియాలో దాయాలి.

12. బంగారు ఆభరణాలు వేసుకుని ఫంక్షన్లకు వెళ్లేటప్పుడు జాగ్రతలు తీసుకోవాలి.

13. సోషల్ మీడియాలో మీరు బయటికి వెళ్లే విషయాన్ని ఇతరులకు షేర్ చేయడం మంచిది కాదు. అలా చేస్తే మీరు ఇంట్లో లేరన్న విషయం తెలిసిపోయి దొంగలు పడే అవకాశం ఉంటుంది.

14. కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలు నిర్వహించుకోవాలి.

15. ఎవరిమీదైనా అనుమానం వస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 100, సైబరాబాద్ పోలీస్ కంట్రోల్ రూమ్ 9490617100 లేదా వాట్సాప్ నంబర్ 9490617444, శామీర్‌పేట పోలీస్ స్టేషన్ నెంబర్లు 9490617142, 9490617231 లేదా 100, లకు ఫోన్ చేయాలని పోలీసులు సూచించారు.

# ప్రపంచంలోనే క్రీడలకు వేదికగా హైదరాబాద్



**హైదర్‌బాద్, అక్టోబర్ 3, నవభూమి ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్రాన్ని రాబోయే రోజుల్లో స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దుతాం25 ఏళ్ల క్రితం కామన్వెల్త్ , ఆఫ్రో ఏషియన్ గేమ్స్ నిర్వహించి హైదరాబాద్ క్రీడలకు తలమానికంగా నిలబడింది..తెలంగాణ వచ్చిన పదేళ్లలో రాష్ట్రంలో క్రీడలను నిర్లక్ష్యం చేశారు..హైదరాబాద్ నగర యువత క్రీడల వైపు వెళ్లకుండా వ్యసనాలకు బానిసలు అవుతున్నారు.. ఇది బాధ కల్గిస్తోంది..హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలోనే క్రీడలకు వేదిక గా తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తున్నాం. నిఖత్ జరీన్ మారుమూల ప్రాంతం నుంచి వచ్చి ఇండియా కు బాక్సింగ్ లో తలమానికంగా మారారు..నిఖత్ జరీన్ కు డీఎస్పీ ఉద్యోగం ఇచ్చాం..తెలంగాణలో క్రీడల్లో రాణిస్తే ఎలాంటి ప్రయోజనం ఉంటుందనడానికి నిఖత్ జరీన్ నిదర్శనం..నిబంధనలు సడలించి మహ్మద్ సిరాజ్ కు డీఎస్పీ ఉద్యోగం ఇచ్చాం.పీవీ సింధు, అజారుద్దీన్ లాంటి హైదరాబాదీలు దేశానికే పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టారు.పుట్ బాల్ కోచ్ రహీమ్ సార్ హైదరాబాద్ నగరానికి చెందిన వారు కావడం గర్వకారణం.హైదరాబాద్ నగరం క్రీడలకు వేదిక కావాలని అండర్ 17 పుట్ బాల్ నేషనల్ టీం ను తెలంగాణ దత్తత తీసుకుంటోంది. చిన్న దేశం దక్షిణ కొరియాలో ఒలంపిక్స్ లో 36 పతకాలు సాధించింది.తెలంగాణలో క్రీడలను ప్రోత్సహించడం కోసం యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ని ఏర్పాటు చేస్తున్నాం..యంగ్ ఇండియా కోచింగ్ సెంటర్లను కూడా ఏర్పాటు చేస్తాం.దక్షిణ కొరియా కోచ్ లను ఇక్కడికి రప్పించి శిక్షణ ఇస్తాం.మతాలకు అతీతంగా అందరూ కలిసేది క్రీడా మైదానంలోనే.దేశ ప్రతిష్ఠ ను పెంచేది క్రీడా మైదానాలే..ఎల్బీ స్టేడియాన్ని అద్భుతమైన స్టేడియంగా తీర్చిదిద్దుతాం.యువత వ్యసనాల వైపు వెళ్లొద్దు.. క్రీడల్లో రాణిస్తే దేశ ప్రతిష్టను ప్రపంచంలోనే పెంపొందించే అవకాశం ఉంటుంది..

2028 ఒలింపిక్స్ లో దేశం తరుపున తెలంగాణ క్రీడాకారులు గోల్డ్ మెడల్స్ తీసుకురావాలి.రాష్ట్ర క్రీడాకారులకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చే బాధ్యత తెలంగాణ ప్రభుత్వానిది.2018 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఓడిపోయిన నేను అత్యంత పెద్ద లోక్ సభ నియోజకవర్గం మల్కాజ్ గిరి నుంచి ఎంపీగా విజయం సాధించిన.2018 న ఎమ్మెల్యేగా ఓడిపోయిన నేను 2023న తెలంగాణ కు ముఖ్యమంత్రి అయ్యాను.తెలంగాణకు సీఎం కావాలని నేను లక్ష్యం పెట్టుకున్న.. సాధించాను.లక్ష్యాన్ని పెట్టుకొని కష్టపడి పనిచేస్తే సాధించలేనిది లేదు.క్రీడాకారులకు పూర్తి సహకారం రాష్ట్ర ప్రభుత్వం నుంచి వస్తుంది..

## పిబిఎస్ సాఫ్ట్ ఐటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఘనంగా ప్రారంభం

- విద్యార్థులుగా చేరండి ఉపాధిని పొందండి
- కళ్లెం నవజీవన్ రెడ్డి పిలుపు
- కొప్పుల నరసింహారెడ్డి





**ఎల్బీనగర్-నవ భూమి ప్రతినిధి :** పి బి ఎస్ సాఫ్ట్ ఐటి సొల్యూషన్స్ ఘనంగా హయత్ నగర్ లోని బొమ్మల గుడి కుంట్లూర్ కుంట్లూర్ రోడ్డు సమీపంలో ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది ఈ సందర్భంగా కొప్పుల నరసింహారెడ్డి నవజీవన్ మాట్లాడుతూ నేటి యువత ఐటీ కంప్లీట్ చేసుకున్న వాళ్లు ప్రతి ఒక్కరు ఈ రంగాన్ని ఎంచుకొని ఉన్నత స్థాయిలో ఉండటానికి ఒక మంచి సాఫ్ట్వేర్ జాబ్ చేయాలన్న ఐటీ ట్రైనింగ్ తీసుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని ఈ పి బి సి ఉద్దేశం అనంతరం ఎండి ఎస్ సత్యనారాయణ సాఫ్ట్వేర్ కన్సల్టెంట్ డిజైన్ ఆర్కిటెక్ డిజైన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జావా 12 డెవోప్స్ 2 టెస్ట్ 2 మార్కెటింగ్ 2 హెచ్ ఆర్ 1
నోడు టు ఉద్యోగాలు ప్రారంభమయ్యే ఉద్యోగాలను వారు అందిస్తున్నారు తెలంగాణలో సరైన కోచింగ్ మరియు అనుభవజ్ఞులైన అభ్యర్థుల వల్ల చాలా మందికి ఉద్యోగాలు రావడం లేదు, ఆ విధంగా సీజర్ల సత్యనారాయణ ఉద్యోగం కావాలనుకునే విద్యార్థులకు ఒక మంచి కోచింగ్ అందజేస్తున్నారు. మరియు అక్కడ నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి. అతని కోచింగ్ సెంటర్ %ూదీూ% సాఫ్ట్ ఇట్ సొల్యూషన్స్ అతనికి 15 సంవత్సరాల అనుభవ శిక్షకులు ఉన్నారు. సి,సి ప్లస్ ప్లస్, జావా ఫుల్‌స్టాక్, వెబ్ డెవలప్‌మెంట్, పైథాన్ ఫుల్‌స్టాక్ ఈ తరహా శిక్షణను అక్కడి ఇన్‌స్టిట్యూట్‌లో అందిస్తున్నారు. సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, జాబ్ అసిస్టెన్స్, మాక్ ఇంటర్వ్యూలు, లైవ్ కోడింగ్, వెబ్‌సైట్ డెవలప్‌మెంట్ ఈ సేవలు అక్కడి విద్యార్థులకు అందిస్తున్నాం. ఇది వారాంతపు సెషన్‌లో ఆన్‌లైన్ ఆఫ్‌లైన్ కోచింగ్. ఇది సర్టిఫైడ్ కంపెనీ. కాబట్టి ఎవరు ఉద్యోగం పొందాలనుకుంటున్నారో తెలుసుకోవడానికి ఆసక్తి ఉన్నవారు మా మా ఇన్స్టిట్యూట్లో చేరండి ఇది హయత్ నగర్ కుంట్లూర్ రోడ్ అంజనాద్రి కాలనీలో ఉన్నదని చెప్పడానికి మేము సంతోషించుచున్నాము మీరు ఈ కంపెనీ గురించి తెలుసుకోవాలనుకుంటే త్రో మరియు ఈ వెబ్‌సైట్ **www.pbssoft.com** చూడండి. మీకు సందేహాలు ఉంటే **helpdesk@pbssoft.com** ఈ ఇమెయిల్‌ను సంప్రదించండి. సెల్ నంబర్: 9010163733,9030972470

## ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో పిసిసి అధ్యక్షుడు మహకూమార్ గౌడ్‌కు ఘనంగా సన్మానం






**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 3:( నవభూమి ప్రతినిధి):** ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మాజీ పార్లమెంటు సభ్యులు అంజన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కు ఘన సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ,ఫహీమ్ ఖురేషిలతో పాటు తదితరులు పాల్గొన్నారు .

# మద్దెల చెరువును కబ్జాచేసిన భూ కబ్జా దారులు

- 8ఎకరాలు ఆక్రమించుకొని మట్టి రాళ్ళతో పూడ్చి పామ్ హౌజ్, ఇళ్లు కట్టుకున్న - కళ్లు మూసుకున్నా ఇరిగేషన్ - రెవెన్యూ అధికారులు
- ధరణి, స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ వద్ద 2024లో ప్రవేట్ భూమికగా, చూపించుకోవడం నిషేధిత జాబిత నుంచి తొలగించి అనుమతులు తెచ్చి, చెరువు ఉనికి లేకుండా చేశారు









**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 3:(నవభూమి ప్రతినిధి)** గా,జులు రామారం పరిధిలోని సర్వేనెంబర్ 335, కుత్బుల్లాపూర్ పరిధిలోని 11.70 ఎకరాల ఎఫ్ టి ఎల్ విస్తీర్ణంలో ఉన్న చెరువులో ఎనిమిది ఎకరాలు ఆక్రమించుకొని, ప్రవేట్ పట్టా భూమిగా చేసుకోవడం , ఇటీవలే ధరణిలో నిషేధిత జాబితాలో నుంచి కూడా తొలగించుకొని దర్జాగా మట్టి రాళ్లతో పూడ్చి, ఫామ్ హౌస్ లు /కాంపౌండ్ వాల్ నిర్మాణం చేస్తున్న రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు చర్య తీసుకోకపోవడతో ఆర్డీవో శ్యామ్ ప్రకాష్ - డిప్యూటీ ఎమ్మార్వో మల్లికార్జున్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకులసతీష్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 335 గాజుల రామార కుత్బుల్లాపూర్ మండల పరిధిలో మద్దెల చెరువు విస్తీర్ణం 11.70 ఎకరాలుగా చూపుతో 2017లో ఇరిగేషన్ అధికారులు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగింది. కానీ ఇటీవల కాలంలో ఈ చెరువు విస్తీర్ణంలో దాదాపు 8 ఎకరాల స్థలంలో మట్టితో పూడ్చివేసి కాంపౌండ్ వాల్ , చిన్నచిన్న ఇండ్లు చేసుకుని దర్జాగా అనుభవిస్తూ, చెరువు ఉనికినే ప్రశ్నార్థకం చేస్తున్నారు. మద్దెల చెరువు పూర్తి విస్తీర్ణంలో దాదాపు 8 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేటు భూమిమీద మార్చుకోవడమే కాకుండా, ధరణి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ వద్ద 2024లోప్రైవేటుభూమికచూపించుకోవడం కాకుండా నిషేధిత జాబితా నుంచి తొలగించుకొని చెరువు ఎఫ్.టి.ఎల్ ఆక్రమించుకున్న స్థలంలో నిర్మాణ అనుమతులు తెచ్చి చెరువు ఉనికినే ప్రశ్నార్థకం చేయాలనే సంకల్పంతో కొందరు కబ్జాదారులు స్థానిక బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు గతంలో పనిచేసిన ఎమ్మార్వో సంజీవరావు సహకారంతో ప్రభుత్వ భూమిని ప్రైవేటు భూమిగా చెరువు యొక్క ఎఫ్టిఎల్ స్థలాన్ని ప్రైవేటు భూమిక చేయడమే కాకుండా, నిషేధిత జాబితా నుంచి కూడా తొలగించడం వాల్ట్ ఆక్ట్ 2002 ప్రకారం చట్ట విరుద్ధం. తక్షణమే రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు చెరువు పూర్తి విస్తీర్ణం సర్వే చేసి, ఆక్రమణలను గుర్తించి/ అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చివేయడం కాకుండా, చెరువు ఎఫ్ టి ఎల్ ఆక్రమించుకొని చెరువును పూడ్చివేసి అక్రమ నిర్మాణాలు చేసిన దోషులపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అదే విధంగా మద్దాల చెరువు ఎఫెక్ట్ టి ఎల్ స్థలాన్ని ప్రైవేటు భూమగా చూపించడమే కాకుండా, నిషేధిత జాబితా నుండి తొలగించి పట్టా భూమిగా రికార్డులు మార్చి కబ్జాదారులకు సహకరించిన గత ఎమ్మార్వో సంజీవరావు పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని చెరువు ఎఫ్ టి ఎల్ స్థలాన్ని కాపాడి చెరువును మళ్ళీ పునరుద్ధరించాలని, అదేవిధంగా ప్రగతి నగర్ నుంచి మద్దెల చెరువుకు వచ్చే నాలా కబ్జా మద్దెల చెరువు నుంచి పరికిచెరువు వేళ్లే నాల కబ్జాలపై అక్రమ నిర్మాణాలు కూల్చివేయాలని, అదేవిధంగా నాలాను కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చందు, అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, మాధవరావు, శ్యామ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెయర్‌కు బృందావన్ వేల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన దేవి నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 3:** కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి గారిని, సీనియర్ నాయకులు వెంగయ్య చౌదరీ గారితో మర్యాద పూర్వకంగా కలిసిన 14వ డివిజన్ సాయి బృందావనం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు.ఈ సందర్భంగా వారి ఆద్వర్యంలో నిర్వహించే దేవి నవరాత్రుల మహొత్సవ వేడుకలలో ముఖ్య అతిధులుగా హాజరు కాగలరని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షుడు బొబ్బ శ్రీనివాస్,స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అమ్మ అనుగ్రహంతో ఏదైనా సాధ్యం: మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 3:(: నవభూమి ప్రతినిధి)** దేవి నవరాత్రుల పూజల్లో భాగంగా ఈ రోజు అపురూప కాలనీ లో బాల త్రిపుర సుందరి దేవి గా దర్శనం ఇచ్చిన అమ్మ వారి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి.ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతు...భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తే అమ్మ వారి అనుగ్రహం, కోరిన కోరికలు నెరవేరుతాయని అన్నారు.శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోస్తుతే. ఈ శక్తే కనుక లేకుంటే శివుడైనా ఏమి చెయ్యలేడనిశివునియొక్క శక్తి రూపమే దుర్గ అని ఆదిశంకరాచార్యుల వారు వారి అమృతవాక్కులో చెప్పారు అని సురేష్ రెడ్డి అన్నారు.పూజ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ,కాలనీ అధ్యక్షులు తిప్పరెడ్డి, సెక్రటరీ రమణ, గణేష్, టెంపుల్ సెక్రటరీ కృష్ణ మూర్తి, ఆర్గనైసింగ్ సెక్రటరీ వీరబాబు మల్లేష్ గౌడ్, విజయ్, నారాయణ రెడ్డి, జహంగీర్ మహిళలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను కలిసి దేవి నవ రాత్రి ఉత్సవాలకు, ఆహ్వానాలు





**కుత్బుల్లాపూర్, అక్టోబర్:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలోని పలు కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజలు మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ ను షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి, దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికలు అందజేశారు. పలువురు తమ కాలనీలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. పలు వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# మొబైల్ యాక్సెసరీస్ పార్క్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ , అక్టోబర్:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్ అంగడిపేటలో హరీష్ అండ్ ప్రకాష్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మొబైల్ యాక్సెసరీస్ పార్క్ ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ యువత ఉద్యోగాన్వేషణ కాకుండా సొంత వ్యాపారాలు స్థాపించే విధంగా అభివృద్ధి చెందాలని అన్నారు. మొబైల్ రంగంలో హరీష్ వ్యాపారం ప్రారంభించిన అనతి కాలంలోనే నాలుగవ బ్రాంచ్ ఏర్పాటు చేయడం వ్యాపారం పట్ల వారి నిబద్ధతను చాటుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుంట సిద్ది రాములు, నరేందర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, కాలే గణేష్, నదీమ్ రాయ్, పులి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ 2024 ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కెవిఆర్, అందెల











**మహేశ్వరం నవభూమి ప్రతినిధి :**మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నాదర్గుల్ గ్రామం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మల్కా యశస్వి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి 38వ సబ్ జూనియర్ బాయ్స్ నేషనల్ హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ 2024 ప్రారంభోత్సవ వేడుకల్లో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని, దేశ సేవలో మన వంతు పాత్ర ఉండాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, గూడెపు ఇంద్రసేన, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, రామోజీ అమితా శ్రీశైలం చారి, తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, అరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# దేవి నవరాత్రి ఉత్సవాలో పాల్గొన్న కెఎం ప్రతాప్, కుటుంబ సభ్యులు, అమ్మవారికి ప్రత్యేక పూజలు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ :(నవభూమి ప్రతినిధి)** జీడివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, శ్రీ రామాంజనేయ యువజన సంఘం చైర్మన్, కె.యం.ప్రతాప్ , యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ కుటుంబ సమేతంగా విచ్చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, గత 30 సంవత్సరాలుగా, నిరంకాటంగా శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు దసరా ఉత్సవాలను శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్నదన్నారు అమ్మవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు చూడాలన్నారు. ఈకార్యక్రమంలో,శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు బూడిద రఘురాములు గౌడ్, కూన అశోక్ గౌడ్, నక్క ప్రకాష్, శాతూరు మహేష్,రత్నం కిరణ్ కుమార్ గౌడ్, ఉల్లి వెంకటేష్ కురుమ, పోతరాజు మహేందర్ కుమార్, ఠాకూర్ విజయేందర్ సింగ్,నక్క నాగరాజ్, సునీల్, ఫణి, నార్ల కంటి శ్యాం కురుమ,కుత్బుల్లాపూర్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద నగర్ డివిజన్‌లో ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రోజదేవి రంగారావు దంపతులు**





**కూకట్ పల్లి, అక్టోబర్ 03, (నవభూమి ప్రతినిధి) :** శ్రీ కనకదుర్గాదేవి శరన్నవ రాత్రోత్సవములు లలో భాగంగా గురువారం వివేకానంద నగర్ డివిజన్ లోని సుమిత్రానగర్ శ్రీ కనక దుర్గా అమ్మవారి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు దంపతులు చైతన్య నగర్ నాగదేవత ఆలయం నుండి పట్టు వస్త్రాలు తీసుకొని శ్రీ కనకదుర్గమ్మ మాతా కి సమర్పించారు. అనంతరం పూజా కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులతో కలిసి వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మన్నె కృష్ణ, నరసయ్య, నరసింహ చారి, కె.ఎల్.ఎన్.రెడ్డి, (వేణు), అనిల్, నవీన్, అరుణ్, ప్రవీణ్, రంజిత్, చారి, కిరణ్, వెంకటేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## సేవలందించే సామాజిక స్పృహ గల మేధావికి రూ.20 వేల నగదు అవార్డు అందిస్తాం

**ప్రజా ఆలోచనా వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు**

**సభ్యులుగా మాజీ కేంద్ర సమాచార కమిషనర్, సీనియర్ జర్నలిస్ట్ మాడభూషి శ్రీధర్, సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్, ప్రజా ఆలోచనా వేదిక అధ్యక్షులు విద్య వెంకట్ లు**



**కూకట్ పల్లి, అక్టోబర్ 03, (నవభూమి ప్రతినిధి) :** సమాజానికి సేవలు అందిస్తున్న సామాజిక స్పృహ గల మేధావికి రూ.20 వేల నగదు అవార్డు ఇవ్వనున్నట్లు ప్రజా ఆలోచనా వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు తెలిపారు. గురువారం కూకట్ పల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి ఒకటవ తేదీన ప్రజా ఆలోచనా వేదిక కమిటీ ఏ రంగాలలోవారినైనా ఎంపిక చేసిన సామాజిక స్పృహ గలిగి సుపరిపాలన కోసం, న్యాయపరిపాలన కోసం, ధర్మ పరిపాలన కోసం ప్రజల కోసం కృషి చేసిన వారికి ఈ "ఉగోరా అవార్డ్" చేత గౌరవించబడుతుందని తెలిపారు. ప్రజా ఆలోచనా వేదిక "ఉగోరా అవార్డ్" ఎన్నిక కమిటీ సభ్యులుగా మాజీ కేంద్ర సమాచార కమిషనర్, సీనియర్ జర్నలిస్ట్ మాడభూషి శ్రీధర్ (శ్రీధరాచార్యులు), మాజీ ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషనర్, సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్, ప్రజా ఆలోచనా వేదిక అధ్యక్షులు విద్య వెంకట్ వ్యవహరిస్తారని తెలిపారు. మరిన్ని వివరాలు "ఉగోరా అవార్డ్" ను గురించి విద్య వెంకట్ త్వరలోనే ప్రకటిస్తారని పేర్కొన్నారు.

# టిడబ్ల్యూజెఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి పదవికి మండపాక కళ్యాణ్ చక్రవర్తి రాజీనామ



**కూకట్‌పల్లి, అక్టోబర్ 03, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి పదవికి జర్నలిస్ట్ మండపాక కళ్యాణ్ చక్రవర్తి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. తన వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక టీయూడబ్ల్యూజే (143) నందు సుదీర్ఘకాలం పనిచేసి జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేశారు. జర్నలిస్టులకు పూర్తి స్థాయిలో మేలు జరగడంలేదని భావించి రాజీనామా చేశారు. ఆ తర్వాత తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆయనను గుర్తించి యూనియన్ లోకి ఆహ్వానించారు. జర్నలిస్టులకు మేలు చేసే క్రమంలో ఆ యూనియన్ తో కలిసి పని చేయడానికి ముందుకు నడిచారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఏర్పాటులో కీలక పాత్ర వహించారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నందు ప్రధాన కార్యదర్శి పదవికి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఆ తర్వాత మేడ్చల్ జిల్లా లో ట్రెజరర్‌గా పని చేశారు, ఆ తర్వాత జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రెండో మహాసభల్లో ఆయన కార్యదర్శి పదవికి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఆయన్ని వరించిన ప్రతి పదవికి వన్నె తెచ్చే విధంగా ముందుకు నడిచారు. జర్నలిస్టుల సంక్షేమం పరమావధిగా పనిచేశారు. కరోనా సమయంలో తోటి జర్నలిస్టులతో కలిసి కూకట్ పల్లి నియోజకవర్గం నందు కరోనా వచ్చి ఇబ్బంది పడ్డ జర్నలిస్టులకు యూనియన్లకు అతీతంగా పలు రకాలుగా సహాయపడ్డారు. నిత్యం జర్నలిస్టులకు పూర్తి ఫలితాలు క్రింది స్థాయి వరకు అందాలని ఆయన ఆకాంక్ష కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి పదవికి రాజీనామా చేయడం ఆసక్తికరంగా మారింది. త్వరలో భవిష్యత్ ప్రణాళిక ప్రకటిస్తానని మీడియాకు తెలిపారు.

# త్రిపుర సుందరిగా అవతారం ఎత్తిన అమ్మవారి నుంచి అనుగ్రహం పొందిన ధర్మకర్త కొలను శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 3:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ లోనీ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలో భాగంగా మొదటి రోజు బాలా త్రిపుర సుందరి గా అమ్మవారిని అలంకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కొలన్ నరసింహారెడ్డి ఆలయానికి వెళ్లి బాలా త్రిపుర సుందరి గా అవతారం ఎత్తిన అమ్మవారిని దర్శించుకొని అనుగ్రహం పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు,రాజమోహన్ రెడ్డి,మల్లేష్ ,నరసింహ యాదవ్ తదితరులు పాల్గొనడం జరిగింది.









## సమస్యల పరిష్కారానికి కృషి : రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్-నవభూమి:** రోడా మేస్త్రి నగర్ బి పరిధిలో రోడ్డు సమస్యపై పాదయాత్ర చేస్తున్న 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి 128 డివిజన్ ప్రెసిడెంట్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికికృషిచేస్తా ఉన్నారు.,షానవాస్, జమీల్, బస్తీ వాసులు.



## వీధి కుక్కలపై స్కూల్ పిల్లలకు అవగాహన సదస్సు,

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ :(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ లోని మల్లంపేట్ కెవిఆర్ వాలి, బౌరంపేట వార్డు పరిధి లోని 9 వీధి కుక్కలను, మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రావు బ్లూ కాస్ సొసైటీ వారికి పట్టించడం జరిగింది, ఆ కుక్కలకు పిల్లలు పుట్టకుండా స్టెరైజేషన్ చేయటం, యాంటీ రేబిస్ టీకా వేయించడం జరుగుతుందని వివరించారు, అదేవిధంగా దుండిగల్ మున్సిపల్ పరిధిలో, వీధి కుక్కలు ఎక్కడన్నా ఉంటే వెంటనే మా మున్సిపల్ నెంబర్ కు 9542715377, 9030095839, ఫోన్ చేసి సమాచారం ఇచ్చిన ఎడల వెంటనే వాటిని తీసుకెళ్లి బ్లూ క్రాస్ సొసైటీ కి అప్పగించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు,



## అమ్మవారికి ప్రత్యేక పూజలు: రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 3:(నవభూమి ప్రతినిధి)**చింతల్ డివిజన్ న్యూ లాల్ బహదూర్ నగర్ పరిధిలో దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారినీ దర్శించుకున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి కుటుంబ సభ్యులు, అమ్మవారి కమిటీ సభ్యులు,

## బతుకమ్మ,పల్లకి ఊరేగింపులో రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 3:(నవభూమి ప్రతినిధి)**గాజులు రామారం మహాదేవపురం సాయిబాబా మందిరంలో పల్లకి ఊరేగింపు లో పాల్గొని బతుకమ్మ వేడుకను తిలకిస్తున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి తదితరులు.

## అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 3( నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 130 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి గణేష్ నగర్‌లో కాలనీ వాసుల ఆహ్వానం మేరకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో సందీప్ గౌడ్,సాయి,మానస్,కిరణ్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అటుకుల బతుకమ్మ వేడుకలు

**కుత్బుల్లాపూర్, అక్టోబర్:3:(నవభూమి ప్రతినిధి)-** జగద్గిరిగుట్ట డివిజన్ కూన మహాలక్ష్మి నగర్ లో పునః నిర్మించిన బతుకమ్మ కుంట ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించి మహిళలు బతుకమ్మపండుగశుభాకాంక్షలుతెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వేడుకల్లో ప్రకృతిలో మమేకమవుతూ ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ ప్రజలు అత్యంత వైభవంగా తొమ్మిది రోజుల పాటు జరుపుకునే వేడుక బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు అజమ్, మల్లేష్ గౌడ్, శశిధర్, పాపులు గౌడ్, విఠల్, శ్రీనివాస్, బ్రహ్మానంద చారి, మెట్ల శ్రీను, సాజిద్, హనుమంతు, సంతోష్, దాసు, ప్రభాకర్, చిన్న చౌదరి, బాబీ చౌదరి, ప్రసాద్, బిఆర్ఎస్ బస్తీ అధ్యక్షులు ఈ. వెంకటేష్, కూన మహాలక్ష్మి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎర్ర లక్ష్మయ్య, మహంకాళి, గిరిబాబు, శ్రీను, విష్ణువర్ధన్ రెడ్డి , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.







